# జీవిత దృక్పధాలు

కొడవగంటి కుటుంబరావు

మనిషికీ ఇతర జంతువులకూ గల తేడాలలో ముఖ్యమైనది ఏమంటే, మనిషి తన చుట్టూ ఉండే వాతావరణాన్ని బుద్ధిపూర్వకంగా మార్చుకోగలడు. ఇతర జంతువులు ఆ పని చెయ్యలేవు-అని శాస్త్రజ్ఞులు చెబుతారు.

కేవలమూ దీనిని బట్టి మనుషులు పైకి వస్తారా. ఏం చదువుకోరో అన్నది తేలదు మానవుడు తన వాతావరణాన్ని మంచికి మార్చవచ్చు. చెడుకు కూడా మార్చవచ్చు. మానవుడు సాధించే మార్పు పురోగమనానికి తోడ్పడవచ్చు. తిరోగమనానికి తోడ్పడవచ్చు.

ఏది పురోగమనం? ఏది తిరోగమనం? ఏది మంచి? ఏది చెడు? ఈ ప్రశ్నలకు అందరూ ఆమోదించేసమాధానాలున్నాయా అంటే లేవు. పత్రికలలోనూ, పుస్తకాలలోనూ, బొమ్మలలోనూ, సినిమాలలోనూ సెక్సు ఎంత జాస్తిగా ఉంటే జీవితం అంత సంబరంగా ఉంటుందనుకునే యువకులున్నారు. సాయుధ పోరాటం ద్వారా విప్లవం సాధిస్తే నేగాని జీవితానికి అర్థం లేదనుకునే యువకులూ ఉన్నారు. డబ్బు సంపాదించటమూ, ఉద్యోగం ఆర్థికంగా మంచి పునాది వేసు కోవటం ఉన్నత జీవితాదర్శం అనుకునే వాళ్ళూ ఉన్నారు.

జీవితాన్ని దృక్పధాలలో తేడా ఈ వైవిధ్యానికి మూలకారణం ఈ కారణం వెనక వ్యక్తిగతమైన కారణాలు మనిషి మనిషికీ భిన్నంగా ఉంటాయి. కులమూ, మతమూ, వర్గమూ, వాతావరణమూ, చదువులూ, స్నేహ సంపర్కాలూ, శక్తి సామర్థ్యాలూ మొదలైనవి దృక్పధాలకు రూపాన్ని కలిగిస్తాయి. అవే వ్యక్తుల సామాజిక ప్రవర్తనను నిర్ణయిస్తాయి.

కాని చాలా మందికి ఒక విస్పష్టమైన దృక్పధం ఉండదు. వారు జీవిత ప్రవాహంలో గడ్డి పరకలాగా కొట్టుకుపోవటానికి తప్ప ఇంకెందుకూ పనికి రారు. అలాటి వారికన్న హిపీలు కూడా నయమేనేమో. గాలికి ఎగిరేవు విస్తరాకుల్లాగా వాళ్ళు కాస్సేపు పైకి లేస్తారు, కాస్సేపు కిందపడి దొర్లుతారు. ఏమి జరిగినా అది వారి ప్రయోజకత్వం కాదు!

కొంతమందికి దృక్పధాలు స్పష్టంగానే ఉంటాయిని అది అవాస్తవికంగా ఉంటాయి. ఇలాంటి వాళ్ళు తమకు సాధ్యం కానివీ, అసంభావ్యమైనవీ అయిన లక్ష్యాల మీద మనస్సును కేంద్రీకరిస్తారు. ఇలాంటి వారే తాము భారతీయులమైనందుకు చింతించి, పాశ్చాత్యుల లాగా జీవించటం జీవితాదర్శంగా పెట్టుకుంటారు; తోటివాడితో మాట్లాడటం చేతకాకపోయినా సినిమా స్టారు కావాలని గొంతెమ్మ కొరికలు కోరుతారు, బీడీ ముక్క మరి కొనలేక పోయినా కోటీశ్వరుడు కావాలని కలలు కంటారు. సాధారణంగా ఈ రకం మనుషులలో వర్గ స్వభావం ఏమీ ఉండదు.

అసలు వర్గాలనే కృత్రిమంగా భావించి. అవి కార్ల్ మార్క్సు చేసిన విశ్వామిత్ర సృష్టి అనుకునే వాళ్ళు కూడా వున్నారు. మానవ జాతి అనేక లక్షల ఏళ్ళుగా సాధిస్తున్న పరిణామం సామాజికమైనదనీ, సమాజంలో వర్గాలనేవి భౌతిక కారణాల వల్ల ఏర్పడిన వాస్తవ సామాజికవి భాగాలనీ వీరికి తెలీదు. వర్గ వైషమ్యాలకూ, జ్ఞాతి వైషమ్యాలకు, యజమానికీ కార్మికులకూ మధ్య ఉండే శత్రుత్వానికీ, యాచకుల మధ్య శత్రుత్వానికీ తేడా తెలీదు.

సామాజిక జీవితంలో మనుష్యుల దృక్పధాలు వర్గస్వభావం కలవై ఉండటం ప్రయోజనకరమైనవి. అవీ సమాజాన్ని నడిపించేవి (వర్గరహిత సమాజంలో అందరికీ ఒక దృక్పధం ఉంటుంది. ఆ సమాజం సీడలే వేరు.) ధన కాంక్ష, స్త్రీ వ్యసనమూ. కీర్తి కండూతీ అధికార దాహమూ మొదలైన వ్యష్టి లక్ష్యాలు

జీవిత దృక్పధాలనిపించుకోవు.

మనిషికి సరిఅయిన అవగాహనా, జీవితానుభవమూ ఉండటం సరిఅయిన దృక్పధానికి ముఖ్యం. కాని పరిమితమైన వాతావరణంలో పెరిగే వ్యక్తికి జీవితానుభవమూ, జీవితాన్ని అవగాహన చేసుకునే శక్తీ కూడా పరిమితంగానే ఉంటాయి. ఈ లోపాన్ని తీర్చగలది సాహిత్యం. వార్తా పత్రికలు కొంతవరకు మన వితాయ్మభవాలను పెంచుతాయి; కాని జీవితాన్ని అవగాహన చేసుకునే శక్తిని ప్రసాదించావు. ఎందు చేతనంటే, ఆ పత్రికాళ్ళకు వర్గ దృక్పధం ఉంటుంది. వార్తా పత్రికలు అన్ని వర్గాల వారూ కొని చదవటానికి వీలవదేవే అయినా, ఒక వర్గం (సాధారణంగా ధనిక వర్గం, పాలకవర్గం) యొక్క దృక్పధాన్నే ప్రచారం చేస్తాయి. పత్రికలలో వాడివది పరమ వేదమనుకునే వారిమాట ఏమో గాని, కాస్త విచక్షణతో చదివే వారికి ఏ పత్రిక ఏరకం వార్తలను అణచిపెట్టేదీ, ఏ రకం వార్తలను మారు మూలకు నెట్టేదీ స్పష్టంగా తెలుస్తుంది. సంపాదకీయాల మాట చెప్పనే అక్కర లేదు; అవి కొందరికి "అమృతమ"ు, మరి కొందరికి విషమూలా గుండాయి. ఒక్క ముక్కలో చెప్పాలంటే వార్తా పత్రికలు పై వర్గాలకు ప్రచార సాధనాలు.

కింది వర్గాలవారికి పత్రికల లేక పోలేదు. కాని వర్గచైతన్యమూ, దానితో బాటు జీవిత దృక్పధము లోపించిన మన దేశంలో "కింది" వాళ్ళు కూడా "మీది" వాళ్ళ పత్రికలే చదువుతారు.

సాహిత్యంలో ఇంత మోసం లేదు, వర్గచైతన్యం రచయితలలో చాలా తక్కువే అని చెప్పాలి. అందుచేత చాలా మంది సాహితీపరులు సాహిత్య సంప్రదాయంతో ప్రభావితులైనట్టుగా జీవితం నుంచి సాధారణంగా ప్రభావితులు కారేమో. అందుచేతనే, జీవితంలో అంతు లేని వైవిధ్యం ఉన్నప్పటికీ, రచయితలు రకరకాల జీవితానుభవాలు సంపాదించారైనప్పటికీ, వెలువడే కథలు బహుకొద్ది మూసాలనుంచి వచ్చినట్టుంటాయి.

అయితే ఇందుకు భిన్నంగా వర్గ చైతన్యం కలిగి రాసేవాళ్ళూ, వాస్తవ జీవితాన్ని తమ రచనలయి ప్రతిబింబించే వారూ లేకపోలేదు. కాని, సాహిత్య సమస్య ఒకపాలు రచయితదీ, తొంభై తొమ్మిది పాళ్ళు చదివేవాళ్ళదీనూ. ఏ రచయితా తన ఆత్మవికాశంకోసంరాయడు రచించిన రచన పుట్టిన బిడ్డలాంటిది. దాని జీవితం పాఠకులపైన ఉంటుంది అది పాఠకులలో కలిగించే చైతన్యమే దాని సార్ధత్వం.

ఇప్పుడున్న పరిస్థితిలో సాహిత్య సమస్య చదివేవారి సమస్య అన్నదాన్ని గురించి నాకు ఎటువంటి సందేహమూ లేదు.

ఏ రచన ఏ తరగతి పాఠకుల కోసం పుట్టిందో ఆ తరగతి పాఠకులు దాన్ని చదవటం జరగాలి. జమీందారుగారబ్బాయి చదివి ఆనందించే కథలు నిరుద్యోగి అయిన తక్కువ శ్రేణి మధ్య తరగతి యువకుడు చదివి ఆనందించటంమూలాన సాహిత్యం ద్వారా సాంఘిక చైతన్యం పెంపొందదు.

పాఠకులలో లేని వర్గ చైతన్యం ఎక్కడినుంచి వచ్చేటట్టు? వార్తా పత్రికల నుంచి రాదు. ప్రభుత్వ చర్యలుపై వర్గాల వారికి అనుకూలంగా ఉండటం చేత వాటి నుంచి కూడా రాదు. అందుచేత సాహిత్యమే వర్గ స్వభావాలను వాస్తవంగా చిత్రించి, పాఠకులలో వర్గ చైతన్యం పెంపొందించాలి. ఇది జరిగినంతకాలం సాంఘిక చైతన్యం అస్తవ్యస్తంగాఉండి సామాజిక పురోభివృద్ధికి పునాది ఏర్పడదు

సినిమాలు అనే సాహిత్య స్వరూపం పనిపెట్టుకుని సాంఘిక చైతన్యాన్ని అస్తవ్యస్తం చేస్తున్నది. వాటిలో సాధారణంగా ఎలాంటి జీవిత సత్యమూ ఉండటంలేదు, చాలా చిత్రాలు నూటికి నూరుపాళ్ళు పచ్చి అబద్ధాలు. జనం వాటిని ఎగబడి చూస్తున్నారు. అందువల్ల వారికి కలిగే చైతన్యం శూన్యం.

వర్గ చైతన్యం లేక, కీర్తికో, డబ్బుకో రచనలు చేసే వారికి చెప్పి లాభంలేదు. వర్గచైతన్యం కలిగించటానికి దీక్షగా కృషి చేయాలి. పాఠకులుకీ కేవలమూ ఊసుపోక కోసం కాక, సాహిత్యం ఒక అమూల్యమైన సాంఘిక శక్తి అన్నది గుర్తించి, తమలో వికాసం కలిగించే సాహిత్యం కోసం వెతికి చదవాలి.

ఈ దృక్పథం గలవారు వర్గవైషమ్యాలు తెచ్చి పెట్టుతున్నారని విమర్శించే వారున్నారు. వర్గవైషమ్యం జీవితంలో ఉంటేనే నాటికి సాహిత్యంలో స్థానం ఉంటుంది. కృత్రిమంగా కల్పించిన వైషమ్యాలు జనానికి పట్టవు. అలాంటి వైషమ్యాలు సృష్టించటం రాజకీయ వాదులకు లాభిస్తుందిగాని, రచయితలకు ఏమాత్రమూ లాభించదు. రచయితలలో దుర్మార్గం ఉండటం సాధ్యం కాదనికాదు. ఇప్పుడు రాజకీయవాదులు "పోషించే" రచయితలు కూడా ఉంటున్నట్టు కనిపిస్తుంది. అటువంటి వారు పనిపెట్టుకుని రియాక్షనరీ సాహిత్యం సృష్టించవచ్చు. కాని ఇది రెంటికీ చెడ్డ రేవడ సాహిత్యం అవుతుంది. ఈ సాహిత్యాన్ని ఆమోదించే వారు జీవితంలో కూడా రియాక్షనరీలుగానే ఉంటారు. సాంఘిక చైతన్యాన్ని పెంపొందించే సాహిత్యం క్రమంగా విస్తరిస్తుంది విస్తరిస్తున్నది కూడానూ.